


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 07 | మంగళవారం 07-01-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## మోడీతో కొట్లాడాల్సి వస్తే

# కొట్లాడతా...

## అసదుద్దీన్‌తో కలవాల్సి వస్తే కలుస్తా

**అభివృద్ధి కోసం ముందుకు వెళ్లడమే ధ్యేయం**

**ఓల్డ్ సిటీ కాదు..ఒరిజనల్ సిటీ అన్న రేవంత్**

**రెండో అతిపెద్ద ఫ్లై ఓవర్‌కు ప్రారంభోత్సవం**

**హైదరాబాద్,జనవరి6: ప్రధాని మోడీతో కొట్లాడి హైదరాబాద్ ఓల్డ్ సిటీకి మెట్రో రైలును తీసుకొచ్చినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇది ఓల్డ్ సిటీ కాదని ఒరిజనల్ సిటీ అన్నారు. అవసరమైతే అభివృద్ధి కోసం ఎంపి అసదుద్దీన్ ఓవైసీతో కూడా కలుస్తానని అన్నారు.**



హైదరాబాద్,జనవరి6: ప్రధాని మోడీతో కొట్లాడి

హైదరాబాద్ ఓల్డ్ సిటీకి మెట్రో రైలును తీసుకొచ్చినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇది ఓల్డ్ సిటీ కాదని ఒరిజనల్ సిటీ అన్నారు. అవసరమైతే అభివృద్ధి కోసం ఎంపి అసదుద్దీన్ ఓవైసీతో కూడా కలుస్తానని అన్నారు. ఆరాంఘర్–జూపార్క్ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. దీనికి దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పెట్టినట్టు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడారు. మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా.. అసదుద్దీన్‌తో కలవాల్సి వస్తే కలుస్తామని తెలిపారు. అభివృద్ధి కోసం మోడీని అనేక విసయాలు కోరామని అన్నారు. తాను ఎంపిగా ఉన్నప్పుడే చర్లపల్లి విస్తరణకు పట్టుబట్టానని అన్నారు. ఓల్డ్ సిటీకి మెట్రో ఇవ్వాలని ప్రధానిని కోరామని అన్నారు. అభివృద్ధి కోసం ఎవరితోనైనా పోరాడుతామని అన్నారు. అప్పట్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ హయాంలో హైదరాబాద్‌లో పీవీ ఎక్స్‌ప్రెస్ అతిపెద్ద ఫ్లై ఓవర్ నిర్మించారని.. ఇప్పుడు అదే తరహాలో తెలంగాణ ఏర్పడ్డాక రెండో అతి పెద్ద ఫ్లై ఓవర్ నిర్మించుకున్నట్లు వెల్లడించారు. మనకు మనమే సాటి అని చెప్పుకోవడానికి ఇదొక్కటి చాలు అనితెలిపారు. 'హైదరాబాద్ నగర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం. మెట్రో రైలు, రోడ్ల విస్తరణ, శాంతి భద్రతల పరిరక్షణ, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం ప్రాధాన్యతగా పెట్టుకున్నాం. ఫ్లై ఓవర్ ప్రారంభంతో పాటు సీవరేజ్ పనులు ప్రారంభించాం. మూసీ నదిని పునరుజీవింపజేయాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకురావాల్సిన అవసరం ఉంది. నిజాం కాలంలో కాలంలో నిర్మించిన ఉస్మాన్, హిమాయత్ సాగర్‌లను నిర్మించి తాగునీటి సమస్యలు లేకుండా చేశారు. హైదరాబాద్ లేక్ సిటీగా ఉండేది. నిజాం చేసిన అభివృద్ధిని కాపాడుకుంటే ప్రపంచంలో హైదరాబాద్ బెస్ట్ నగరంగా ఉండేది. చిన్న వర్షం వచ్చినా ట్రాఫిక్, వరదలు వచ్చే పరిస్థితి ఏర్పడింది. అక్బరుద్దీన్ చిన్నప్పటి స్నేహితుడు. హైదరాబాద్ డెవలప్‌మెంట్ కోసం ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలు కలిసి పని చేస్తాయి. చర్లపల్లి టెర్మినల్ స్టేషన్ ప్రారంభ సమయంలో మోడీతో మాట్లాడాను. హైదరాబాద్ మెట్రో విస్తరణ కోసం సహకరించాలని కోరాం. ప్రధాని, మేము వేర్వేరు పార్టీల్లో ఉన్న కూడా నగర అభివృద్ధి కోసం, పనుల కోసం మాట్లాడాను. రీజినల్ రింగ్ రోడ్ ఏర్పడితే మరింత డెవలప్ అవుతుంది. రీజినల్ రింగ్ రోడ్‌కు కలిపి రీజినల్ రింగ్ రైల్ కూడా కావాలని ప్రధాని కోరాను.' అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

---

## కారులో ఇద్దరు సజీవదహనం

**ప్రేమజంటగా గుర్తించిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడి**



**హైదరాబాద్,జనవరి6:**
హైదరాబాద్ నగర శివారు ప్రాంతం ఘట్‌కేసర్‌లో దారుణం జరిగింది. ప్రయాణిస్తున్న కారులో ప్రమాదవశాత్తూ ఇద్దరు సజీవ దహనం అయ్యారు. కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఇద్దరు వ్యక్తులు చిక్కుకుపోయారు. బయటకు వచ్చే అవకాశం లేకపోవడంతో సజీవ దహనం అయ్యారు. కారు నుంచి మంటలు రావడంతో స్థానికులు భారీగా గుమిగూడారు. కారులోని వ్యక్తుల ఆర్తనాదాలు విని కాపాడే ప్రయత్నం చేశారు. అయితే పెద్దఎత్తున మంటలు చెలరేగడంతో వాహనం వద్దకు వెళ్లేందుకు అవకాశం లేకుండా పోయింది. దీంతో కారులోని ఇద్దరూ ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. అయితే కారులో ఇద్దరు సజీవదహనం కేసు అనూహ్య మలుపు తిరిగింది. తొలుత ఘన్‌పూర్ సర్వీసు రోడ్డులో వెళ్తున్న కారులో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతోనే ఇద్దరు మృతి చెందారని పోలీసులు భావించారు. కానీ, వీరిద్దరూ ప్రేమ జంట అని, ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. సోమవారం సాయంత్రం జరిగిన ఈఘటనలో మృతులను శ్రీరామ్, లిఖితగా గుర్తించారు. కారులోపలే ఉండి పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నట్లు తెలుస్తోంది. ఇరుకుటుంబాల పెద్దలు పెళ్లికి అంగీకరించలేదనే ప్రేమజంట ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు చెబుతున్నారు. ఆత్మహత్య చేసుకునే ముందు వాళ్లు వారి తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పినట్లు సమాచారం. ఘటనాస్థలిలో 3 పేజీల లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శ్రీరామ్ స్వస్థలం యాదాద్రి జిల్లా బీబీనగర్ మండలం జమ్ములపేట కాగా, యువతి మేడ్చల్ జిల్లాకి చెందినవారిగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

---

## ఈపీఎఫ్ఓ పెన్షన్‌ను కనీసం రూ.5 వేలు చేయాలి

**ఆదాయ పరిమితిని రూ.10 లక్షలు పెంచాలి**

**నిర్మలా సీతారమన్‌కు ట్రేడ్ యూనియన్ల వినతి**




**న్యూఢిల్లీ,జనవరి6:** ఈపీఎఫ్ఓ పెన్షన్‌ను కనీసం రూ.5 వేలు చేయాలని ట్రేడ్ యూనియన్లు డిమాండ్ చేశాయి. సత్వరమే 8వ పే కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాయి. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ.10 లక్షలు చేయాలని కేంద్రాన్ని ట్రేడ్ యూనియన్లు కోరాయి. 2025–26 బడ్జెట్‌లో సూపర్ రిచ్‌పై ట్యాక్సులు వేయాలన్నాయి. ఈ మేరకు సోమవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో జరిగిన బడ్జెట్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు.. పలు డిమాండ్లను కేంద్రం ముందుంచారు. గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశాయి. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిం చాలని కోరాయి. సమావేశం అనంతరం యూని యన్ ప్రతినిధులు ఇదే విషయమై మీడియాతో మాట్లాడారు. ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ ఆపాలని కేంద్రాన్ని కోరినట్లు టీయూసీసీ జాతీయ కార్యదర్శి ఎస్‌పీ తివారీ అన్నారు. ఈసారి బ్జడెట్‌లో సూపర్ రిచ్‌పై 2 శాతం అదనంగా ట్యాక్స్ వేసి.. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి ఆ మొత్తాన్ని వినియోగించాలని కోరారు. వ్యవసాయ కార్మికులకు సైతం సామాజిక భద్రత కల్పించాలని, వారికీ కనీస వేతనాలు కల్పించాలన్నారు. ఈపీఎస్ – 95 పెన్షన్ కింద ప్రస్తుతం చెల్లిస్తున్న కనీస పెన్షన్ రూ.1000 నుంచి రూ.5 వేలకు పెంచాలని భారతీయ మజ్దూర్ సంఘ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ (నార్త్ జోన్) పవన్ కుమార్ కోరారు. దాన్ని వీడిఏకు అనుసంధానం చేయాలని కోరారు.

---

## ప్రధాని మోడీతో సత్యనాదెళ్ల భేటీ

**కృత్రిమ మేధ విస్తరించడంలో కలసి పనిచేస్తాం**



**న్యూఢిల్లీ,జనవరి6:** కృత్రిమ మేధను విస్తరించడంలో భారత్‌తో కలిసి పనిచేస్తామని మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల పేర్కొన్నారు. భారత్‌ను ఏఐ–ఫస్ట్‌గా రూపొందించడం కోసం పనిచేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి భారతీయుడు వీటి ప్రయోజనాలను పొందేందుకు వీలుగా తమ సేవలను విస్తరిస్తామన్నారు. ప్రధాని మోదీతో భేటీ అనంతరం ఈ మేరకు ట్వీట్ చేశారు. సత్య నాదెళ్లతో భేటీ కావడంపై ప్రధాని మోదీ స్పందించారు. టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఏఐ తదితర అంశాలపై తాము చర్చించామన్నారు. భారత్‌లో మైక్రోసాఫ్ట్ విస్తరణ, పెట్టుబడుల ప్రణాళిక గురించి తెలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రధాని మోదీతో అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలీవాన్ అయ్యారు. ఈ భేటీ గురించి ప్రధాని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా షేర్ చేసుకున్నారు. భారత్– అమెరికా మధ్య సహకారం ఉన్నత శిఖరాలకు చేరిందన్నారు. 'సాంకేతికత, రక్షణ, అంతరిక్షం, బయోటెక్నాలజీ, కృతిమమేధ రంగాలు సహా.. భారత్– అమెరికాల మధ్య అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యం ఉన్నత శిఖరాలకు చేరుకుంది. ఇరుదేశాల ప్రయోజనాలతో పాటు ప్రపంచ అభివృద్ధి కోసం భారత్– అమెరికాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాం' అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. అంతకుముందు, ఐఐటీ–దిల్లీలో ప్రసంగించిన జేక్ సలీవాన్.. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో శాంతి, సుస్థిరతలకు భారత్– అమెరికా మధ్య సహకారం కీలకమని వ్యాఖ్యానించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్‌తో అణు ఒప్పందం కుదిరిందని.. రెండు దశాబ్దాలు గడుస్తున్నా అది ముందుకు సాగలేదన్నారు.

---

## రాష్ట్రంలో ఓటరల్ సంఖ్య 3,35,27,925

**వివరాలు వెల్లడించిన తెలంగాణ ఎన్నికల సంఘం**



**హైదరాబాద్,జనవరి6:**
పంచాయతీల ఎన్నికలకు షెడ్యూల్ రాకముందే అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారు. సవరించిన ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి ప్రకటించారు. ఈ నివేదికలో తెలంగాణ రాష్ట్రంలో మొత్తం ఓటర్లు 3,35,27,925 ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో పురుష ఓటర్లు 1,66,41,489 మంది, మహిళా ఓటర్లు 1,68,67, 735 మంది, థర్డ్ జండర్ ఓటర్లు 2,829 మంది ఉన్నట్లు తెలిపారు. అలాగే యువ ఓటర్లు (వయస్సు 18–19 సంవత్సరాలు) 5,45,026 మంది, సీనియర్ ఓటర్లు (వయస్సు 85, అంతకంటే ఎక్కువ) 2,22,091 మంది, ఓవర్సీస్ ఓటర్లు 3,591 మంది, ఖచిఆ ఓటర్లు 5,26,993 మంది ఉన్నట్లు అధికారులు తెలిపారు. 18 నుంచి 19 సంవత్సరాల వయసున్న ఓటర్లు–5,45,026,85 సంవత్సరాలుదాటిన సీనియర్ ఓటర్లు–2,22,091,ఎన్‌ఆర్‌ఐఓటర్లు–3,591, ప్రత్యేక ప్రతిభావంతులు ఓటర్లు–5,26, 993 మంది ఉన్నారు. శేరిలింగంపల్లిలో అత్యధికంగా7,65,982 మంది, అత్యల్పంగా భద్రాచలంలో 1,54,134 ఓటర్లు ఉన్నారు.

---

## బిఆర్‌ఎస్ శకం ముగిసింది

**వచ్చే ఎన్నికల నాటికి కనుమరుగు**

**పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ జోస్యం**



**ఆదిలాబాద్,జనవరి6:** తెలంగాణలో బీఆర్ఎస్ శకం ముగిసిందని.. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ పార్టీనే ఉండదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ జోస్యం చెప్పారు. ఆదిలాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు పగటి కలలు కంటున్నారన్నారు. తండ్రీకొడుకులు తప్ప బీఆర్ఎస్‌లో ఎవ్వరూ ఉండరని పేర్కొన్నారు. దొరికిపోయిన దొంగ కేటీఆర్ అని.. ఆయన జైలుకు పోక తప్పదని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో దోపిడీకి అసలు అడ్డులేకుండా పోయిందని ఆరోపించారు. ప్రభుత్వ సొమ్ము తిన్న వారికి శిక్ష తప్పదన్నారు. ఫోన్ ట్యాపింగ్‌తో పెద్ద క్రైమ్ చేశారని.. కేసీఆర్ చేసిన విధ్వంసాన్ని పూడ్చేపనిలో ఉన్నట్లు చెప్పుకొచ్చారు. అధికారం కోల్పోయిన అక్కసుతో దారుణంగా మాట్లాడుతున్నారు. ఒక్క కుర్చీ కోసం ముగ్గురు కొట్లాడుతున్నారు. అధ్యక్ష పదవి కోసం ఆ ముగ్గురు పోటీ పడుతున్నారు. హరీశ్ రావు వేరే పార్టీ చూసుకోవాల్సిందే. ఈ–కారు రేస్‌లో కేటీఆర్ అడ్డంగా దొరికారు. పనికి రాని కేసు అంటూనే కేటీఆర్ ఎందుకు బయపడుతున్నారు. కాళేశ్వరం వృథా ప్రాజెక్టు. ప్రపంచంలోనే అత్యంత ప్రజా ధనం దుర్వినియోగం, దోపిడీ చేసిన కుటుంబం కేసీఆర్ కుటుంబం. వాళ్ల పాలనలో దోపిడీ లేని రంగం లేదు. ఫాంహౌస్‌కు పరిమితం అయినా కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా అవసరమా.. బీజేపీ మతం పేరిట ఓట్లు అడుగుతుంది. కులం, మతం పేరిట ఓట్లు అడగడం వల్ల రాబోయే తరాలు ఇబ్బంది పడతారు.' అని మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

---

## తెలంగాణలో రేవంత్ రాజ్యాంగం

**లాయర్‌ను అడ్డుకోవడంపై కెటిఆర్ ఆగ్రహం**



**హైదరాబాద్,జనవరి6:** ఏసీబీ ప్రధాన కార్యాలయం వద్ద తన న్యాయవాదిని పోలీసులు అడ్డుకోవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. చట్టాన్ని గౌరవించే సాధారణ పౌరుడి ఏసీబీ కార్యాలయానికి వచ్చా. కానీ రాజ్యాంగ బద్ధంగా తనకు దక్కిన హక్కులను కాలరాసేలా ఈ ప్రభుత్వం ప్రవర్తిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో భారత రాజ్యాంగం నడుస్తుందా లేదా రేవంత్ రాజ్యాంగం నడుస్తుందా అని ప్రశ్నించారు. ఫార్ములా–ఈ రేస్ వ్యవహారంలో ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. అయితే లీగల్ టీమ్‌తో రావడంపై అభ్యంతరం వ్యక్తం చేసిన పోలీసులు కేటీఆర్‌ను రోడ్డుపైనే అడ్డుకున్నారు. సుమారు 45 నిమిషాలపాటు అక్కడే ఉంచారు.

---

## చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ

**హైదరాబాద్, జనవరి 6:** ఆధునిక హంగులతో నిర్మితమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, కిషన్ రెడ్డి, బండి సంజయ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును రూ. 428 కోట్లతో చేపట్టారు. 19 ట్రాక్‌లు, ఐదు లిఫ్ట్‌లు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాటు చేశారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ పూర్తి చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి. చర్లపల్లి టెర్మినల్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. తెలంగాణ ఫార్మా ఇండస్ట్రీకి కేరాఫ్ అడ్రస్‌గా ఉంది. ఎలక్ట్రికల్ వెహికల్ తయారీకి అనుమతి ఇవ్వాలి. ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణానికి సహకరించాలని కోరుతున్నాను. మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నా. రీజనల్ రైలు



కూడా అవసరం ఉంది. రైల్ రింగ్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నా. వికారాబాద్ నుంచి కొడంగల్ మీదుగా కర్ణాటకకు రైల్వే లైన్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలి. ప్రధాని కోరుకుంటున్న 5 ట్రిలియన్ ఎకానమీ సాకారం కావాలంటే అన్ని రాష్ట్రాల అభివృద్ధి జరగాలి. తెలంగాణ రాష్ట్రం కూడా ఇందులో భాగస్వామ్యం కావాలని కోరుకుంటుంది. డ్రైపోర్ట్ ఏర్పాటు చేస్తే రాష్ట్రాభివృద్ధికి కూడా ఉపయోగకరంగా ఉంటుంది. 1 ట్రిలియన్ ఎకానమీ కాంట్రిబ్యూట్ చేసేందుకు మాకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నాను అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జనవరి 7 నుంచి సికింద్రాబాద్–సిర్పూర్ కాగజ్‌నగర్– సికింద్రాబాద్ (12757–12758), గుంటూరు– సికింద్రాబాద్– గుంటూర్ ఎక్స్‌ప్రెస్ (17201–17202), సికింద్రాబాద్– సిర్పూర్ కాగజ్‌నగర్–సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్(17233–17234) రైళ్లకు చర్లపల్లిలో అదనపు స్టాపేజ్ ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. హైదరాబాద్ స్టేషన్ నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లి వచ్చే రైళ్లు (12603–12604) మార్చి 7 నుంచి,. గోరఖ్‌పూర్– సికింద్రాబాద్ వెళ్లి వచ్చే రైళ్లు (12589–12590) మార్చి 12 నుంచి చర్లపల్లి టెర్మినల్ నుంచే రాకపోకలు సాగిస్తాయని అధికారులు చెప్పారు.

# బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు పేల్చిన మందు పాతర

## - 9మంది జవాన్లు మృతి







**తొలిసమయం డెస్క్ హైదరాబాద్ జనవరి 06:** ఛత్తీస్‌గఢ్‌లో మందుపాతర పేలి 9 మంది జవాన్లు మృతి చెందారు. వారిలో ఎనిమిది మంది జవాన్లు, ఒక డ్రైవర్ ఉన్నారు. బీజాపూర్ జిల్లా కుట్రూ అడవి ప్రాంతంలో ఈ మందుపాతర పేలింది. జవాన్లు వెళ్తున్న వ్యానును మావోయిస్టులు పేల్చేశారు అని . దంతెవాడ, నారాయణ పూర్, బీజాపూర్‌లో జాయింట్ ఆపరేషన్ నిర్వహించిన తర్వాత జవాన్లు వెళ్తున్న సమ యంలో మావోయిస్టులు ఐఈడీని పేల్చారని బస్తర్ ఐజి మీడియాకు తెలిపారు. కాగా, ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్ దంతెవాడ జిల్లాల సరిహద్దుల్లోని దండకారణ్యంలో శనివారం ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. అలాగే, మావోల కాల్పుల్లో ఓ కానిస్టేబుల్ మృతి చెందారు. అబూజ్‌మాడ్ లోని అటవీ ప్రాంతంలో డీఆర్‌జీ, సీఆర్పీఎఫ్ బలగాలు సంయుక్త ఆపరేషన్ చేపట్టిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ ఘటన మరవకముందే మావోయిస్టులు మందుపాతర పెట్టి తొమ్మిది మంది ప్రాణాలు తీశారనేది గమనార్హం

# నూతన ఇ.వి (ఎలక్ట్రికల్) బస్సులను ప్రారంభించిన మంత్రులు,ఏమ్మెల్యేలు





**తొలి సమయం హనుమకొండ జనవరి 6:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో హనుమకొండలోని హయగ్రీవ చారి గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ,రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,రాష్ట్ర అటవీ,దేవదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండ సురేఖ ,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి శాసన సభ్యులు శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి,శ్రీ కే ఆర్ నాగరాజు,ఎంఎల్ సి శ్రీ బస్వరాజు సారయ్య వరంగల్ పార్లమెంట్ సభ్యులు శ్రీమతి కడియం కావ్యనగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి కుడా చైర్మన్ శ్రీ ఇనగల వెంకట్రాం రెడ్డి ,రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ సిరిసిల్ల రాజయ్య ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ అజీజ్ ఖాన్ గారు,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ మరియు రోడ్డు రవాణా సంస్థ అధికారులు,జిల్లా కలెక్టర్ లు శ్రీమతి పి.ప్రావీణ్య శ్రీమతి సత్యశారద ,అంపీడీసీల్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వాహనాలను మంత్రులు జెండా ఊపి ప్రారంభించారు. మొత్తం 112 ఎలక్ట్రికల్ (ఇ వి)బస్సులను జిల్లాకు కేటాయించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 48 గంటల్లోనే అమలు చేసిన మొట్టమొదటి పథకం మహాలక్ష్మి పథకం.గడిచిన ఏడాది కాలంలో మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటి వరకు 127 కోట్ల మహిళలు ప్రయాణాలు చేశారు. మహిళల్లో ఉచిత బస్సు పథకం ద్వారా సామాజిక అభ్యున్నతి కలిగింది అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రం నుంచి 112 ఇవి బస్సులు రాష్ట్ర నలుమూలలకు నడవనున్నాయి.అన్నారు. ఇచ్చిన మాటలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తోంది.అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చక్కదిద్దుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్నాం.అన్నారు. పదేళ్లలో కనీస మౌళిక వసతులు కల్పించడంలో విఫలం అయిన గత పాలకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై విషం చిమ్మే ప్రయత్నాలు చేస్తున్నారు. అన్నారు. హనుమకొండలో మంత్రుల పర్యటన సందర్భంగా అక్కడక్కడ అడ్డంకులు సృష్టించాలని చూస్తున్నారు.అన్నారు. మీకు ప్రజలే బుద్ధి చెప్పిన కూడా మారకపోవడం సిగ్గుచేటు.అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా గడిచిన కాలంలో సుమారు 4500 కోట్ల పై చిలుకు మహిళలు.ఆదాయం పొందుతున్నారు అన్నారు. సంక్రాంతి పండుగ తరువాత కొత్త రేషన్ కార్డ్ లు, పెన్షన్లు పంపిణీ,ఇందిరా రైతు భరోసా పథకాలను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నామని తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





**తొలి సమయం మహబూబాబాద్ జనవరి 6:** ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,సోమవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత శాఖల వారికి పంపి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ సోమవారం వివిధ సమస్యలపై ఈ క్రింది విధంగా కొంతమంది దరఖాస్తు చేసుకున్నారు. గూడూరు మండలం, చిన్నఎల్లపురం గ్రామంకు చెందిన కొల్లూరి, మల్లయ్య, తుమ్మల మకయ్య,లు గతంలో ప్రభుత్వం నుండి మంజూరు అయి ఇల్లు నిర్మించుకున్నాను అందుకు సంబంధించిన బిల్లు మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు.తొర్రూరు మండలం, వెంకటాపురం గ్రామంకు చెందిన మందుల సుగుణమ్మ, తనకు ఇందిరమ్మ ఇల్లు, ఉచిత గ్యాస్ కలెక్షన్ మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు.మహబూబాబాద్ మండలం, కంబాలపల్లి గ్రామానికి చెందిన నీలం కృష్ణవేణి, దాసరి సోమలక్ష్మి, ఎర్రమ్మ, కమటం పద్మ, తదితరులు తమకు ఆన్లైన్ దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని దరకస్తులు తీసుకోవాలి కోరారు, ఇలా మొత్తం (99) ధరకాస్తు వచ్చాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిఓ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ పిడి మధుసూదన రాజు, జడ్పీ సీఈఓ పురుషోత్తం, బీసి వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహ స్వామి, సిపివో సుబ్బారావు, డీహెచ్ఓ మరియన్న, గ్రాండ్ వాటర్ అధికారి వేముల సురేష్, డిఎఓ విజయ నిర్మల, అన్నీ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలణ అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## రైతులకు మద్దతుగా బి.ఆర్.ఎస్ నాయకులు



**తొలి సమయం తొర్రూరు జనవరి 6**

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఈరోజు తొర్రూరు పట్టణ కేంద్రంలో రైతులకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి వ్యతిరేకంగా ఎన్నికల ముందు రైతు భరోసా 15000 రూపాయలు ఇస్తానని చెప్పి ఇప్పుడు 12000 ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిన సందర్భంగా రాష్ట్ర రహితంగానికి సంఘీభావంగా ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమం చేపట్టిన తోరూర్ మండలం మరియు పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు మండల అధ్యక్షుడు సీతారాములు మండల మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ తోరూర్ మండల పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుర్ర శ్రీనివాస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్ కాలు నాయక్ కోఆప్షన్ ఎస్కే అంకుష్ నాయకురాలు కల్లూరి కళావతి ముఖ్య కార్యకర్తలు సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్రం రాజు యూత్ నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన తొర్రూరు సిఐ కే జగదీష్

## పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా వ్యాపారి నుంచి నాలుగు లక్షలు డిమాండ్

**తొలి సమయం తొర్రూరు జనవరి 6**



తొర్రూరు సిఐ కే జగదీష్ ని ఈరోజు ఏసీబీ అధికారులు అరెస్టు చేసి ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్న ఏసీబీ అధికారులు పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా వ్యాపారి నుంచి నాలుగు లక్షల డిమాండ్ చేయగా 2 లక్షల రూపాయలు ఇచ్చి బియ్యం వ్యాపారి మిగతా రెండు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసిన సీఐ తరుణంలో 2 లక్షలు తీసుకోవడానికి కాకుండా మిగతా రెండు లక్షలకు ఇవ్వాలని డిమాండ్ చేయగా ఏసీబీ ని ఆశ్రయించిన అక్రమ పిడిఎఫ్ బియ్యం వ్యాపారి 2 లక్షల లంచం తీసుకున్నాడని ఫిర్యాదుతో ఏసీబీ అధికారులు విచారణ చేసి సీఐ కె జగదీష్ పై కేసు నమోదు చేశారు

# మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అరెస్ట్



**తొలి సమయం వరంగల్ జనవరి 6:**

మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ను పోలీస్ లు అరెస్ట్ చేశారు అన్నదాతకు అండగా ... రైతు భరోసా విషయంలో కాంగ్రెస్ వైఖరికి నిరసనగా కాళోజీకి వినతిపత్రం అందించేందుకు వెళ్తుండగా పార్టీ కార్యాలయంలో నిర్బంధించే ప్రయత్నం చేయగా పోలీసులను ప్రతిఘటించే ప్రయత్నం లో సుమారు గంట సేపు విఫలయత్నం చేశారు. అతన్ని కానిస్టేబుల్ స్థాయి నుంచి ఎస్, సీఐలు, ఏసీపీ, డీఐజీ స్థాయి వరకు అధికారుల పహారా కాచి అడ్డగించారు. అరెస్ట్ చేసి కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ కు తరలించారు

# తొర్రూర్ పోలీస్ అధికారి పై దాడులు..

## అక్టోబర్ లో ఓ లారిపై కేసు నమోదు చేసి లంచానికి తెరతీసిన పోలీస్ అధికారి




**తొలి సమయం మహబూబాబాద్ జనవరి 6:**

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పోలీస్ స్టేషన్ లో ఏసీబీ దాడులు జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. స్టేషన్ లోని పోలీస్ ఆఫీసర్ ను యాంటీ కరప్షన్ బ్యూరో అదుపులోకి తీసుకొని విచారించినట్లు ప్రాథమిక సమాచారంగా టాక్ నడుస్తోంది. గత సంవత్సరం అక్టోబర్ నెలలో పిడిఎఫ్ బియ్యానికి సంబంధించిన లారీపై తొర్రూర్ పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారి కేసు నమోదు చేసారు ఆ తాతంగం లోనే 5లక్షల రూపాయల లంచం అక్రమ పిడిఎఫ్ బియ్యం వ్యాపారిని డిమాండ్ చేసారని సమాచారం. అక్రమ పిడిఎఫ్ వ్యాపారి ఏసీబీ ని ఆశ్రయించి న నేపథ్యంలో లో ఏసీబీ అధికారులు వ్యూహాత్మాకంగా వలపన్ని దర్యాప్తును ముమ్మరం చేసినట్లు వార్త వైరల్ అవుతోంది. త్వరలో అవినీతికి పాల్పడిన తొర్రూర్ పోలీస్ అధికారి పై మరింత సమాచారాన్ని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# కేటీఆర్ న్యాయవాదికి ఏసీబీ చుక్కెదురు

**- వాహనాన్ని అడ్డుకున్న పోలీసులు - దీంతో ఏసీబీ కార్యాలయం నుంచి వెనుదిరిగిన కేటీఆర్**

**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ జనవరి 6:**
ఫార్ములా ఈ-రేస్ కేసులో ఏసీబీ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో విచారణ కోసం బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ ఏసీబీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అయితే ఏసీబీ ప్రధాన కార్యాలయం వద్ద తన న్యాయవాదిని పోలీసులు అడ్డుకోవడంపై కేటీఆర్ అసహనం వ్యక్తం చేశారు. పోలీసు ఉన్నతాధికారులు ఆయనతో మాట్లాడారు. న్యాయవాదికి అనుమతి నిరాకరణపై రాతపూర్వకంగా ఇవ్వాలని కేటీఆర్ కోరారు. ఈ సందర్భంగా మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. తనను ఏసీబీ అడుగుతున్న సమాచారం మొత్తం ప్రభుత్వం వద్దే ఉందని అన్నారు. గతంలో ఒక మంత్రిగా, ప్రభుత్వంలో తాను నిర్ణయం తీసుకున్నానని తెలిపారు.

**న్యాయవాదిని తీసుకెళ్లడం నా హక్కు**
తన వాదనను ఇప్పటికే హైకోర్టులో చెప్పానని, న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసిందని తెలిపారు. హైకోర్టు, చట్టాలు, రాజ్యాంగంపై గౌరవంతో ఏసీబీ ఆఫీస్‌కు వచ్చానని, తన లాయర్‌ను తనతో రావొద్దని చెబుతున్నారన్నారు. పోలీసులను నమ్మనని తెలిపారు. న్యాయవాదిని తీసుకెళ్లడం రాజ్యాంగపరంగా తనకు ఉన్న హక్కు అని వివరించారు. తాను మర్యాదగా విచారణకు సహకరిస్తున్నానని, అయినా ఇంతమంది పోలీసులెందుకని కేటీఆర్ ప్రశ్నించారు. న్యాయవాదిని అనుమతించబోమని ఏసీబీ వాళ్లు చెప్పాలని, పోలీసులు ఎందుకు చెబుతున్నారని మండిపడ్డారు.



**ఏసీబీ కార్యాలయం నుంచి వెనుదిరిగిన కేటీఆర్ :**
తన తరపు న్యాయవాదిని లోనికి అనుమతించకపోవడంతో ఏసీబీ కార్యాలయం నుంచి కేటీఆర్ వెనుదిరిగారు. అనంతరం ఫార్ములా ఈ-రేసు కేసులో ఏసీబీ నోటీసులపై స్పందించారు. రోడ్డుపైనే తన స్పందనను రాతపూర్వకంగా ఏసీబీ అధికారులకు అందజేశారు. హైకోర్టు తీర్పు తర్వాత చట్ట ప్రకారం ముందుకెళ్లాలని అందులో పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ భవన్‌కు బయలుదేరి వెళ్లారు. దీంతో కేటీఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులు ఇచ్చి విచారణ చేయనున్నట్లు సమాచారం.

### తొర్రూరు టీచర్స్ ప్రెసిడెంట్ చింతల సురేష్ ఇంటిలో...

# ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం



**తొలి సమయం తొర్రూరు జనవరి 6**
ఈ కార్యక్రమంలో భాగంగా పూజారుల వేద మంత్రోచ్ఛారణల మధ్య అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు, మరియు వివిధ రకాల ఆకులతో అభిషేకం, మరియు వివిధ రకాల పూలతో పుష్పాభిషేకం చింతల సురేష్ మానస దంపతులతో ఘనంగా నిర్వహించడం జరిగింది. అయ్యప్ప స్వాముల భజనల మధ్య అయ్యప్ప స్వామి వారికి కనుల పండుగకు అభిషేకం, అలంకరణ చేయడం జరిగింది. అటు తర్వాత హరిహర సుతుడు అయ్యప్ప స్వామికి అన్నంతో మరియు పండ్లతో పాత శివాలయం పూజారి చౌదరి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో అలంకరణ చేసి అన్నపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అటు తర్వాత 18 మెట్లలో కొలువైయున్న దేవతలను గురు స్వామి శ్రీ మాజేటి పూర్ణ నరసింహరావు గారు మరియు పాటిమీద ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ రేణిగుంట్ల శివశర్మ గారు 18 మెట్లలో కొలువై ఉన్న దేవతల గురించి వివరించి, అయ్యప్ప స్వామి మహత్యం గురించి వివరించి, పదునెట్టాంబడి వెలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పడిపూజను నిర్వహించుకుంటున్న గురుస్వామి చింతల సురేష్ గారు మాట్లాడుతూ అయ్యప్ప పడి పూజను మా ఇంట్లో నిర్వహించుకోవడం చాలా ఆనందంగా సంతోషంగా ఉందని, అదేవిధంగా ప్రతి సంవత్సరం అన్న పూజను నిర్వహిస్తున్నానని, అయ్యప్ప కృప అందరిపై ఉండాలని అన్నారు. అనంతరం అయ్యప్ప స్వాములకు, సివిల్ స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూజారులు వెన్నప్ప సంతోష్ శర్మ, పాత శివాలయం పూజారి చౌదరి శ్రీనివాస్ శర్మ, సాకేత్ శర్మ, కౌశిక్ శర్మ, సీనియర్ గురుస్వాములు మరియు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

### కొడకండ్ల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

**తొలి సమయం కొడకండ్ల జనవరి 6**
కొడకండ్ల మండల కేంద్రంలోని బస్సు స్టాండ్ చౌరస్తావద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన రైతు భరోసా,, ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డుల జారి, భూమిలేని వ్యవసాయ కూలీలకు (ఇందిరమ్మ ఆత్మీయ భరోసా)సంవత్సరానికి 12 వేల రూపాయల లాంటి పథకాలను జనవరి 26 నుండి ప్రారంభిస్తామని చెప్పిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారవత్ సురేష్ నాయక్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ధారవత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజా పాలన దిశగా అడుగులు వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలన్నింటిని కూడా ప్రజలకు చేరే విధంగా కార్యక్రమాలను చేపడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమని అన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు ఇలాంటి ప్రజా ఆమోదయోగ్యమైన పథకాలను ఎవరు ప్రవేశపెట్టలేరని, ప్రజాపాలనలో పథకాలను అమలు చేస్తున్న ఘనత ఒక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాత్రమే సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ స్టేట్ డైరెక్టర్ అందే యాకయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె ముంతల సోమనరసయ్య జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి.పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షులు



ధరావత్ రాజేష్ నాయక్.కొడకండ్ల టౌన్ అధ్యక్షులు మసురం రవీందర్ మాజీ సర్పంచ్ పసునూరి మధుసూదన్ డైరెక్టర్లు,దేశగానీ నాగరాజు,వలబోజు రమేష్, బత్తుల వెంకన్న, కొడకండ్ల టౌన్ యూత్ అధ్యక్షులు గఫూర్, మాజీ డైరెక్టర్లు, అందే,వెంకన్న, ధూలం, సతీష్ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు రాయపురం ఉప్పలయ్య గ్రామపార్టీఅధ్యక్షులు, బొమ్మెరబోయిన శివకుమార్, జంపాల శ్రీనివాస్, సోమారపు ఐలయ్య, సీనియర్ నాయకులు మార్గం రవీందర్, నాయిని కనకయ్య, అందే మల్లేష్,గొల్లపల్లి దేవేందర్. కట్ట నరసయ్య, తిరుమల బిక్షం, నాయక్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి, ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు

# కొడకండ్ల మండలం రైతులకు సంఘీభావం

**తొలి సమయం కొడకండ్ల జనవరి 6**
కొడకండ్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ మండల అధ్యక్షులు సిందే రామోజీ ఆధ్వర్యంలో.ఎన్నికల ముందు ప్రతీ రైతుకు రైతు భరోసా సాయం కింద ఎకరాకు రూ.15,000 ఇస్తానని హామీ ఇచ్చి, నేడు అధికారంలోకి వచ్చాక ఎకరాకు రూ.12,000 మాత్రమే ఇస్తామంటూ మాట మార్చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసన



తెలుపుతూ ఇప్పటివరకు ప్రతి రైతుకు రైతు భరోసా కింద ఎకరాకు 17,500 రూపాయలను బాకీ పడ్డ రూపాయలను వెంటనే విడుదల చేయాలి ఇచ్చిన ప్రతీ మాట తప్పుతూ, ప్రతీ హామీని విస్మరిస్తూ.. కాంగ్రెస్ అంటేనే మోసం, దగా నయవంచన అని మళ్ళీ మళ్ళీ నిరూపించుకుంటుంది. రైతులకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి వ్యతిరేకంగా, రైతాంగానికి సంఘీభావంగా తెలుపుతూ కొడకండ్ల అమరవీరుల స్తూపం చౌరస్తాలో రైతులతో కలిసి నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో మాజీ రైతు బంధు అధక్షలు దికొండ వెంకటేశ్వర్ రావు, మాజీ వైస్ ఎంపీపీ మిట్టపల్లి వీరస్వామి, %దీ=ా% పార్టీ సోషల్ మీడియా కో -అడినేటర్ దేశగాని సతీష్ గౌడ్, సీని యర్ నాయకులు బాకీ ప్రేమ్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు మాగ్య,మజీ సర్పంచ్ %ఃడ%ఉప్పసర్పంచ్ లు జెకుల విజయమ్మ, ప్రభాకర్, రాజకుమార్, మహేష్,సోమని,సైదులు, గ్రామాపార్టీ అధ్యక్షులు సోమ్లా, రాములు,టిఆర్ఎస్ మండల నాయకులు,సోమన్న, పాలేపు సతీష్,భాస్కర్ రెడ్డి, తుకారాం, లింగయ్య,నరేష్, హరీష్, శోభన్,బాలకిషన్, శ్యాం, వెంకటేష్,నరసింహస్వామి, శీను,యాకన్నా, బయన్న, మరియు వివిధ గ్రామాల పార్టీ ముఖ్య నాయకులు యూత్ నాయకులు సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మానుకోట జిల్లా కేంద్రంలో ఎస్టీ వర్గీకరణ కై

## జరిగే సదస్సును జయ ప్రదం చేయాలి

**ఆది వాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ)**



**తొలి సమయం, మహబూబాబాద్ జనవరి 6:**
జనవరి 8వ తారీఖున జిల్లా కేంద్రంలో జరిగే వర్గీకరణ సదస్సును జయప్రదం చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి( తుడుం దెబ్బ) రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ ఓ ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక ఆదివాసి సంఘాలు, సంబంధిత ప్రతినిధులు, ఆదివాసీ ఉద్యోగులు, మహిళలు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలన్నారు

### కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ
### చేసిన ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్



**తొలి సమయం దంతాలపల్లి జనవరి 6**
దంతాలపల్లి మండల కేంద్రంలో రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను ప్రభుత్వ వైపు డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. పెళ్లి అయిన ప్రతి కూతురికి ప్రభుత్వం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల పేరుతో ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్, మరియు పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము, దంతాలపల్లి తాసిల్దార్, ఎంపీడీవో మరియు మండల నాయకులు, వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం




**తొలి సమయం దంతాలపల్లి జనవరి 6**
దంతాలపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో ప్రభుత్వ విప్పు డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ ఇందిరమ్మ రైతు భరోసా పథకాన్ని ప్రారంభించినందుకు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రైతులకు ఈ పథకం ద్వారా చాలా లబ్ధి కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ఏఎంసీ చైర్మన్ దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్, పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము, జిల్లా నాయకులు గురుపాల్ రెడ్డి, కొమ్మినేని రవీందర్, కొమురెల్లి, సురేష్, రాజశేఖర్, హరికృష్ణ, సురేష్, నెమ్మది యాకయ్య, ఎస్ కే జానీ భాష, నవీన్, బాలాజీ, వెంకటేశ్వర్లు, ఆజాద్, ఐలయ్య ,శ్రీనివాస్ రెడ్డి ,శేఖర్, యాకన్న, మహేందర్ రెడ్డి, మోహన్, నవీన్, సంపత్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## డా. బి.ఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత

### సోమారపు వెంకన్న మాదిగ

**తొలి సమయం కొడకండ్ల జనవరి 6**



హైదరాబాద్, 5 జనవరి 2025: సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సోమారపు వెంకన్న మాదిగ గత 30 ఏళ్లుగా సమాజానికి అంకితభావంతో చేసిన సేవలకు గాను అల్ ఇండియా బహుజన సాహిత్య అకాడమీ వారు గుర్తించి డా,, బి ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు ప్రదానం చేసి సత్కరించారు. కుల, మతాలకు అతీతంగా తన సమగ్ర సామాజిక సేవకు గుర్తింపు పొందిన సోమరపు వెంకన్న మాదిగ ఆరోగ్య సంరక్షణ, విద్య మరియు సంక్షేమ కార్యక్రమాల లో చురుకుగా పాల్గొని విస్తృత గౌరవాన్ని పొందారు. ప్రస్తుతం ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడిగా పనిచేస్తున్న అతను సామాజిక న్యాయం కోసం పాటు పడ్డారు. గుర్తింపు ఎల్లలు లేకుండా మానవీయ కోణం లో నిరంతరం పని చేయడానికి నన్ను ప్రేరేపిస్తుంది" అని సందర్భంగా వెంకన్న అన్నారు , ఈ కార్యక్రమంలో ప్రము ఖులు సామాజిక కార్యకర్తలు మొదలగువారు పాల్గొని ప్రశంసించినారు.

# రైతులకు మొండి చేయి...

- రైతు భరోసాను 12000తగ్గించటం సరికాదు - రైతుభరోసా 15000ఇవ్వాలి
- చర్ల బి ఆర్ ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు డిమాండ్
- చర్ల తాసిల్దార్ కార్యాలయం వద్ద బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల నిరసన



**చర్ల, జనవరి 06**

చర్ల మండలంలో సోమవారం చర్ల తాసిల్దార్ కార్యాలయం వద్ద చర్ల బి ఆర్ ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే 15000 వేల రూపాయల రైతు భరోసా అమలు చేయాలని చర్ల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేసారు.

ఈ సందర్భంగా చర్ల మండల బి ఆర్ ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూఎన్నికల్లో ఇచ్చిన హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని రైతు భరోసా రూ.15 వేలు అందిస్తామని చెప్పి ఇప్పుడు 12వేలకు తగ్గించి ఇవ్వడం రైతులను మోసం చేయడమేనని దొడ్డి తాతారావు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన రైతులకు రైతుబంధు అందించని దుస్థితిలో కాంగ్రెస్ ఉన్నదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా రైతులకు రైతు భరోసా ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని,రైతులు పంట సాయం కోసం ఎదురుచూసి నిరాశే మిగిలిందన్నారు. ఎన్నికలో ఇచ్చిన హామీ ప్రకారం రైతు బంధు రూ.15 వేలు ఇవ్వాలని,రూ.12 వేలు ఇస్తా మని ప్రభుత్వం ప్రకటించడం సరికాదన్నారు. రైతు బంధుకు కాంగ్రెస్ ఒక సంవత్సరం ఎగ్గొట్టిందని దానిని కలిపి రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు.మిగిలిన రైతులకు రావల్సిన రూ.2 లక్షల రుణమాఫీ ఇంకా తేల్చకుండానే ప్రభుత్వం ఉందని మండిపడ్డారు.రూ.15 వేల రైతుబంధును వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ ఐనవోలు పవన్ కుమార్ మండల సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్ పోడియం మురళీ కాకి అనిల్ సంతపురి సతీష్ బట్ట కొమరయ్య ఎస్ టి సెల్ అధ్యక్షులు తుర్రం రవి ఎస్ సి సెల్ అధ్యక్షులు కొంబత్తిని రాము బి సి సెల్ అధ్యక్ష కార్యదర్శులు గోరంట్ల వెంకటేశ్వర్లు వేములవాడ కృష్ణ టౌన్ కార్యదర్శి గాదంశెట్టి కిషోర్ టౌన్ యూత్ అధ్యక్షులు గౌళికర్ ప్రేమ్ మరియు మండల యువజన నాయకులు కుప్పల నిరంజన్ ఎన్నమురి సృజన ఆకారపు పవన్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతులకోసం రైతు భరోసకు మద్దతుగా బిఆర్ఎస్ నాయకుల నిరసన

## మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతిపత్రం



**ఎల్కతుర్తి, జనవరి 06**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆదేశాల మేరకు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఓడితేల సతీష్ కుమార్ సూచన మేరకు సోమవారం ఎల్కతుర్తి మండలంలో తాసిల్దార్ ఆఫీసులో ఆర్ ఐ సదానందం కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పిట్టల మహేందర్ మాట్లాడుతూ కేసీఆర్ రైతుబంధు రేవంత్ రైతుల పాలిట రాబందు అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎకరానికి 15 వెలు ఇస్తామని హామీ ఇచ్చి 12 వెయ్యిలకు కుదించి కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి వ్యతిరేకంగా, రైతంగానికి సంఘీభవంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్ ఐ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది సత్వరమే రైతులకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే మాటల ప్రభుత్వం హామీలు ఇచ్చి ప్రజలను మోసగించి ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చి రైతుల పట్ల చిన్నచూపు చూస్తుంది అన్నారు. ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని చెప్పి రైతుబంధు రైతు బీమా పెంచుతాం అని హామీలు ఇచ్చి మోసగించింది అన్నారు తక్షణమే 15000 రైతులకు రైతుభరోస ఇవ్వాలని డిమాండ్ చేశారు అనంతరం సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని అన్నారు మేము అధికారంలోకి వస్తే సన్న వడ్లకు బోనస్ అమలు చేస్తామని హామీ ఇచ్చి ఒక పంటకు ఎగవేసి మరో పంటకు కొందరికి మాత్రమే ఇచ్చి కొంతమందికి ఎగవేసిందని అన్నారు. రైతు భరోసా పెంచుతాం రైతులకు రుణమాఫీ ఏకకాలంలో రెండు లక్షలు చేస్తాం అని హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చి రైతులను మోసగించిందని అన్నారు తక్షణమే రైతు భరోసా 15000 పెంచాలని ప్రకటన చేయాలని ప్రభుత్వాన్ని రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, రైల్వే బోర్డు సభ్యులు యేల్తురి స్వామి,మాజీ వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగేడ మహేందర్, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు, రాష్ట్ర నాయకులు గోల్లే మహేందర్ , సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మదార్, వొడితల యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టి గౌడ్, సీనియర్ నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి, చెవుల కొమురయ్య, వెంకటేష్ యాదవ్, రాజేశ్వర రావు, కుర్ర సాంబమూర్తి గౌడ్, సంపత్ రావు, దూలం సుధాకర్, సల్వాల కుమారస్వామి, హెచ్ రమేష్, కే రవీందర్ రెడ్డి, బాపూరావు, తక్కలపల్లి స్వామి రావు, కోరే రాజ్ కుమార్, ఉట్కూరి కార్తీక్, కృష్ణ సాయి,సుర సాంబరాజు, మహిళ నాయకులు భాగ్య బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అలరించిన సంగీత విభావరి







**హన్మకొండ, జనవరి 06 :**హనుమకొండ కేంద్రంగా ఏర్పడిన మ్యూజిక్ సంస్థ లెట్స్ సింగ్ టుగెదర్ టీజీ ఇండియా ఆధ్వర్యంలో హన్మకొండలో ఈరోజు ఐశ్వర్య కన్వెన్షన్ హాల్ లో దాదాపు 200 మంది గాయని గాయకులతో సంగీత విభా వరి ఘనంగా నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభం అయిన ఈ కార్యక్రమం సాయంత్రం 7 గంటల దాకా కొనసా గుతుందని వ్యవస్థాపక అధ్యక్షులు సన్నీ పుల్లా తెలిపారు. మానసిక ఉల్లాసానికి సంగీతం, సాహిత్యం ప్రముఖ పాత్ర వహిస్థాయని, కళాకారులకు కళలకు నిలయం ఐన ఓరుగల్లు కేంద్రంగా చేసుకుని ఏర్పాటు చేసుకున్న సంస్థ ద్వారా తరచు ఇలాంటి కార్రృమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రత్యేకంగా రాజమహమ్మద్, సాంబయ్య సెక్సాఫోన్ అనే సంగీత పరికరం తో సంగీత ప్రియులను అలరించారు. ఈ కార్యక్రమంలో పాండు, రాజు, వీరన్న, శ్రీనివాస్, వెంకట స్వామి, మధుర భాస్కర్, మద్దికాయల రాంబాబు, సుధాకర్, టీ వి రమేష్, ఉపేందర్, యాకయ్య, లక్మణ రావు, మధు, పురుషోత్తం, బాలాజీ, రవీందర్ దేవ్, జె డి చారి, కిషన్, దేవదాస్, పరిమళ, మంజుల, రేణుకా, నీరజ, మాధవి, స్వాతి, వారిజ మొదలగు గాయనిగాయకులు అన్ని రకాల పాటలతో అలరించారు.

# సంగ శివన్న అంతిమయాత్రలో పాల్గొన్న ఎన్ హెచ్ఆర్సి నాయకులు

## ఘన నివాళులు అర్పించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య దంపతులు, హైకోర్టు హెూం శాఖ మాజీ ఏజీపీ గౌతం కుమార్



**ములుగు,జనవరి 06**

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు జిల్లా మల్లంపల్లి మండల నాయకులు సంగ శివన్న అనారోగ్యంతో మృతి చెందగా అతని పార్థివ దేహాన్ని ఈరోజు జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ దంపతులతో పాటు సంస్థ సలహాదారులు, హైకోర్టు హెూం శాఖ మాజీ ఏజీపీ ఎం.గౌతం కుమార్ సందర్శించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆత్మీయున్ని కోల్పోయిన భావోద్వేగ క్షణాల్లో రాష్ట్ర అధ్యక్షులు, కమిటీ నాయకులు కన్నీళ్ల పర్యంతమయ్యారు. సంస్థ బలోపేతం కోసం సంగ శివన్న చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అతని దేహానికి జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అంతిమయాత్ర చివరి వరకు ఉండి తమ ఆత్మీయుని దహన సంస్కరాల్లో పాల్గొన్నారు. అతని భార్య ఇద్దరు కూతుళ్లకు అండగా ఉంటామని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గోగులమూడి హరికృష్ణ, గ్రేటర్ వరంగల్ ఇన్చార్జి కోమండ్ల శ్రీనివాస్, ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు, ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగం రమేష్, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి, ప్రచార కార్యదర్శి కూరాకుల బాలకృష్ణ, మిరియాల ప్రవీణ్, కొడారి గణేష్ యాదవ్, మల్లంపల్లి మండల అధ్యక్షులు గట్ల రవి, ములుగు మండల అధ్యక్షులు వీరమల్ల రామస్వామి, కొండి రమేష్ హాజరై సంగ శివన్నకు జోహార్లు అర్పించారు.

# కోతుల నడుమ గ్రామంలో ముగ్గుల పోటీలో మహిళలు

## ముగ్గుల పోటీ మహిళలకు బహుమతులు అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**ఎల్కతుర్తి జనవరి 06**

తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ ప్రారంభించారు మహిళలందరూ కలిసి ముగ్గులు వేయడం జరిగింది. వేసిన వారికి అందరికీ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల చైతన్య యువజన కాంగ్రెస్ అసెంబ్లీ,ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రోళ్ల శ్రావణ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల జగన్, శ్రీపతి మొగిలి. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రోళ్ల సురేష్, మాజీ సర్పంచ్ బోయినపల్లి రజిత దేవేందర్ రావు,మండ సుమన్ జీవన్,ఎండి ఆశిష్,గ్రామ కార్యదర్శి,లావణ్య,వివో కింసారపు పుష్ప, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఎదురుగట్ల రాజేష్ మహిళా సంఘాలు ఆశ వర్కర్స్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రైతు నిరసన కార్యక్రమం



**కరీంనగర్, జనవరి 06**

రైతులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిన మోసానికి వ్యతిరేకంగా,రైతులకు సంఘీభావంగా రెండు లక్షల రూపాయల వరకు ఋణాలను ఆంక్షలు లేకుండా మాఫీ చేయాలని,ఎకరానికి 7500 రూపాయలు రైతు భరోసా ఇవ్వాలని,ఆరు గ్యారంటీ లను ప్రభుత్వ హామీలను అమలు చేయాలని సోమవారం మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు సోమారపు రాజయ్య ఆధ్వర్యంలో రైతు నిరసన కార్యక్రమం చేపట్టారు.రెవెన్యూ అధికారులు వ్యవసాయ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు.ఇక్కడ మాజి వైస్ ఎంపీపీ రావుల శ్రీ దర్ రెడ్డి,బారాస మండల ప్రధాన కార్యదర్శి చెల్మల్ల రాజేశ్వర్ రెడ్డి,సహకార బ్యాంకు డైరెక్టర్ చడా ప్రకాష్ రెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎల్కపల్లి రవీందర్,బారాస గ్రామ అధ్యక్షులు రమేశ్,శ్రీనివాస్,ఎసిక అయిలయ్య,పొడిశెట్టి శ్యామ్,శంకర్ నాయక్,సీనియర్ నాయకులు రజనికాంత్,రవీందర్ గౌడ్, కొమురయ్య, మోహనరావ్, రమణ చారి, విజయ్,మాదం స్వామి,దూల సురేష్,శ్రీనివాస్,రైతు సంఘం నాయకులు,రైతులు కార్యకర్తలు అభిమానులు నిరసన కార్యక్రమము లో పాల్గోన్నారు.

# సిపిఎం నాయకులపై చర్యలు తీసుకోవాలి

## బరేషన్ ఫోర్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దబ్బ కట్ల సుమన్

**ములుగు, జనవరి 06**



ములుగు జిల్లా వాజేడు మండలంలోని పుసూరు గ్రామపంచాయతీ రెవెన్యూ పరిధిలో కమ్యూనిస్టు పార్టీ మార్క్ లిస్ట్ (సిపిఎం ) ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించి సిపిఎం పార్టీ కార్యాలయం పేరుతో మంగపేట ఎటునాగారం కన్నాయిగూడెం వాజేడు వెంకటాపురం మండలలా లోని ప్రజలను మభ్యపెట్టి నవంచనకి గురిచేసివారితో గుడిసెలు చేపించి ఒక్క గుడిసెకి 5000 చొప్పున డబ్బులు వసూలు చేస్తూ సిపిఎం పార్టీ నాయకులు జల్సాలు చేస్తూ చలామణి అవుతూ షెడ్యూల్ ప్రాంతంలోని హక్కులను చట్టాలు నిర్వీర్యం చేస్తున్నారు. గత సంవత్సరకాలం నుండి ఎమ్మార్వో పిఓ కలెక్టర్లకు ఈ యొక్క అక్రమ గురుతులు తొలగించాలని లిఖితపూర్వకంగా లెటర్లు ఇచ్చినప్పటికీ భారత రాజ్యాంగంలోని పిత్తు షెడ్యూల్ షెడ్యూల్ భూభాగంలోని ఆదివాసి ప్రాంతం లో హక్కులు చట్టాలను కాపాడాల్సిన బాధ్యతాయుత అధికారులు కూడా స్పందించకపోవడం చాలా బాధాకరం మని వారన్నారు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం చేయకుండా కళ్ళు తెరిచి గిరిజన హక్కులను చట్టాలు కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని తక్షణమే ఈ యొక్క అక్రమ గుడిసెల ను సిపిఎం పార్టీ కార్యాలయాలు తొలగించాలని వారు డిమాండ్ చేశారు.

# 27లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

## మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

**అమరావతి,జనవరి6:** ధాన్యం సేకరించిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఆదివారం నాటికి 27లక్షల మెట్రిక్ టన్నులు సేకరించామని చెప్పారు. ధాన్యం సేకరణపై మంత్రి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. '4,15,066 మంది రైతుల నుంచి ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం సేకరించాం. వైకాపా హయాంలో కేవలం 2 లక్షల మంది రైతుల నుంచే ధాన్యం కొన్నారు. ధాన్యం సేకరించిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నాం. రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.6,083.69 కోట్లు జమ చేశాం. వైకాపా హయాంలో ధాన్యం డబ్బులు కూడా సక్రమంగా ఇవ్వలేదు. రైతుల కుటుంబాల్లో కూటమి ప్రభుత్వం సంక్రాంతి సందడి తెచ్చింది'అని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# పేర్ని నాని కేసులో 8 వరకు ఆంక్షలు అమలు

**అమరావతి,జనవరి6:** రేషన్ బియ్యం మాయం వ్యవహారంలో వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నాని దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు లో విచారణ జరిగింది. పేర్నినానిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దంటూ

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101